# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్..

- సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా
- కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి- కలెక్టర్



**పరిగి మున్సిపల్, ఫిబ్రవరి,05(సమయం న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 7న వికారాబాద్ జిల్లా పరిగి మండలం పర్యటనకు రానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, డి ఎస్ పి, అదనపు కలెక్టర్, జిల్లా అధికారులతో కలిసి గురు వారం సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. వికారాబాద్ జిల్లా పరిగి మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామ శివారు నందు ఉన్న ప్రాంతం లో సీ.ఎం సభా ఏర్పాట్లు చేస్తున్న నేపధ్యంలో కలెక్టర్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఆ ప్రాంతాన్ని సందర్శించి ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హెలిప్యాడ్, వేదిక, భారీ కేడ్స్,వెహికిల్ పార్కింగ్, మొబైల్ టాయి లెట్స్ తదితర వాటి ఏర్పాట్లను నిర్ణీత గడువు కంటే ముందుగానే పూర్తి చేయాలన్నారు. బహిరంగ సభకు వచ్చే వారు వాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి భద్రతకు పకడ్బందీ బందోబస్తును ఏర్పాటు చేయాలని, సీ.ఎం పర్యటన నేపథ్యంలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆయా శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేయాలని,ముందస్తుగానే ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ రెవిన్యూ రాజేశ్వరి , డి ఎస్ పి శ్రీనివాస్,డీఆర్డీఓ శ్రీనివాస్, ఆర్ అండ్ బి శ్రీధర్ రెడ్డి, ఆర్డీఓ వాసు చంద్ర, తహసీల్దార్ వెంకటేశ్వరి, ఈవెంట్ మేనేజర్ ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# ముంపు బాధితుల పక్షాన సీపీఎం పోరు

- 12వ వార్డు సీపీఎం కౌన్సిలర్ అభ్యర్థిగా బండ్ల స్వామి బరిలోకి
- మల్లన్నసాగర్ కోసం సర్వం కోల్పోయిన 14 గ్రామాల ప్రజల హక్కుల కోసం పోటీ
- ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో పెండింగ్ ప్యాకేజీలు, మౌలిక వసతుల లేమిపై పోరాటం
- ఇది వార్డు ఎన్నిక కాదు... 6 వార్డుల ముంపు బాధితుల ఉద్యమం
- సీపీఎం గెలిస్తే పార్టీ కాదు... ముంపు బాధితులే గెలుపు



**సమయం న్యూస్ గజ్వేల్ ఫిబ్రవరి 5 :** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో 12వ వార్డు లో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించిన 12 వ వార్డు సీపీఎం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బండ్ల స్వామి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లన్నసాగర్ ప్రాజెక్టు కారణంగా సర్వం కోల్పోయిన ముంపు గ్రామాల ప్రజలకు న్యాయం సాధించడమే లక్ష్యంగా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు కోసం భూములు, ఇళ్లు కోల్పోయిన 14 ముంపు గ్రామాల ప్రజలను ఆర్ అండ్ ఆర్ కాలనీలకు తరలించి వదిలేసి, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని బండ్ల స్వామి ఆరోపించారు. ప్రస్తుతం మున్సిపాలిటీ ఎన్నికల్లో ముంపు గ్రామాలను విలీనం చేసి ఆరు వార్డులుగా ప్రకటించడంతో, ఏటిగడ్డ, కృష్ణాపూర్, 12వ వార్డు పరిధిలో నివసిస్తున్న ముంపు బాధితుల తరఫున తాను బరిలో ఉన్నానని చెప్పారు. ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన వారికి రావాల్సిన నష్టపరిహారాలు, ప్యాకేజీలు, 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు రావాల్సిన హక్కులు, ఒంటరి మహిళలు, పురుషులకు రావాల్సిన ప్యాకేజీలు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయని తెలిపారు. కొంత మందికి ఇచ్చిన చెక్కులు బ్యాంకుల్లో చెల్లకపోయిన పరిస్థితి ఉందన్నారు. ఈ సమ స్యలపై ఎన్నిసార్లు విన్నవించినా, ప్రభుత్వాలు హామీలకే పరిమితమయ్యాయని విమర్శించారు. మల్లన్నసాగర్ విషయంలో సీపీఎం పార్టీ ప్రారంభం నుంచే రైతులు, ముంపు బాధితుల పక్షాన నిలిచిందని గుర్తు చేశారు. గ్రామసభల్లో ఏకాభిప్రాయం లేకుండా భూసేకరణ చేయొద్దని, 2013 భూసేకరణ చట్టం ప్రకారం న్యాయంగా పరిహారం ఇవ్వాలని అప్పట్లో సీపీఎం అగ్రనాయకులు డిమాండ్ చేశారని తెలిపారు. తమ్మినేని వీరభద్రం నేతృ త్వంలో జరిగిన పాదయాత్ర ముంపు గ్రామాల ప్రజలను చైతన్యం చేసిన కీలక ఉద్యమమని చెప్పారు. ముంపు భూ నిర్వాసితులకు మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పి మాయ మాటలతో ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ప్పటికీ ముంపు బాధితుల సమస్యలు పరిష్కారం కాకపోవ డం దురదృష్టకరమని అన్నారు. ఈ ఎన్నిక కేవలం ఒక వార్డుకు సంబంధించినది కాదని, ఆరు వార్డుల్లో నివసిస్తున్న సుమారు 15 వేల ఓటర్లు, 20 వేల పైచిలుకు జనాభా గల ముంపు గ్రామాల హక్కుల పోరాటమని బండ్ల స్వామి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ గెలిస్తే పార్టీ గెలిచిందని, కాంగ్రెస్ గెలిస్తే పార్టీ గెలిచిందని చెబుతారని, సీపీఎం గెలిస్తే మాత్రం ముంపు బాధితులే గెలిచినట్టని అన్నారు. సీపీఎం జెండా పోరాటాల జెండా అని, ఈ జెండాకు ఓటేస్తే తప్పకుండా న్యాయం జరుగుతుందనే నమ్మకం ప్రజల్లో ఉందన్నారు. ఇప్పటికే ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని, మీరు మా గొంతు అంటూ ముంపు బాధితులు తమకు అండగా నిలుస్తున్నారని చెప్పారు. ఇప్పటికీ అనేక ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో రోడ్లు, వీధిలైట్లు, రవాణా సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితులన్నింటినీ మార్చేందుకు ముంపు బాధితుల హక్కుల కోసం చివరి వరకు పోరాటం చేస్తానని 12వ వార్డు సీపీఎం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బండ్ల స్వామి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రంగారెడ్డి, నాయకులు వినోద్ కుమార్ అంజనేయులు ఆర్ శ్రీనివాస్, జి రమేష్, ఆర్ శ్రీనివాస్,ప్రవీణ్, సాత్విక్,ఘా సిరాం రామారావు పాల్గొన్నారు



## C.Ms కప్- 2026 మండల స్థాయి క్రీడా పోటీలలో వివేక విద్యా భారతి హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం..

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కడ్తాల్ మండలం, ఫిబ్రవరి,05(సమయం న్యూస్) :** స్థానిక కడ్తాల్ మండలంలో నిర్వహించిన కల్వకుర్తి తాలూకా స్థాయి సీఎం జ.వీ౦ కప్ 2026 మండల స్థాయి క్రీడా పోటీలలో అమనగల్ వివేక విద్యా భారతి హై స్కూల్ విద్యార్థులు పాల్గొని వాలీబాల్ బాలికల విభాగంలో రెండవ స్థానంలో విజేతలుగా నిలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కడ్తాల్ మండల సర్పంచ్, ఆమనగల్ మండల ఎంఈఓ పాండు, కడ్తాల్ మండల ఎంఈఓ నిర్మల, కడ్తాల్ సీఐ గంగాధర్ ,తలకొండపల్లి మండల ఎంఈఓ చాంప్లా నాయక్, తెలంగాణ ౯ా.ఙ౦ ఢ౯ా.జు.౧౦ రాష్ట్ర సెక్రెటరీ సాబీర్, ఆమనగల్, మాడుగుల్, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల౯ా.ఙ౦ ఢ౯ా.జు.౧౦, స్థానిక, వివిధ గ్రామ ప్రజా ప్రతినిధులు, మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థినులను పాఠశాల కరస్పాండెంట్ గోలి శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ మహమూద్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**తాండూరు మున్సిపల్, ఫిబ్రవరి05(సమయం న్యూస్) :** తాండూర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 3,4,5,6,వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పైలెట్ రెడ్డి..ఆరు గ్యారంటీల పేరుతో ప్రభుత్వంలోకి వచ్చి ప్రజలను మోసం చేసె కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడుస్తున్న ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 3,4,5,6,వార్డులలో ప్రచారం చేస్తూ తమ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు...కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన తాండూర్ మునిసిపాలిటీలో అభివృద్ధి కుంటుపడింది. నీటి సౌకర్యం, విద్యుత్, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, హస్త వ్యవస్థగా మారిందని అన్నారు. తాండూర్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ అత్యధిక కౌన్సిలర్ అభ్యర్థులు గెలుస్తాం జెండా ఎగరవేస్తామని అన్నారు.



## ఆయిల్ ఫామ్ సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట,ఫిబ్రవరి05(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లాలో ఆయిల్ పామ్ సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశం హాల్లో ఏఈవోలతో ఏర్పాటుచేసిన ఆయిల్ ఫామ్ సాగు సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆయిల్ ఫాం సాగు చేయాలని నిర్ణయించిందని తెలిపారు. జిల్లాలో 3500 ఎకరాలు ఆయన ఆయిల్ పామ్ సాగు చేయడానికి టార్గెట్ నిర్దేశించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి ఏఈఓ 25 ఎకరాలు టార్గెట్ పెట్టుకొని రైతులచే ఆయిల్ పాం సాగు చేయించాలని తెలిపారు. రైతులకు ఆయిల్ పంట సాగుపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని సర్పంచులకు కూడా ఈ పంట పట్ల అవగాహన కల్పించాలన్నారు. వారం వారం ఎలాంటి ఫలితాలు వస్తున్నాయి నమోదు చేసుకొని ఆయిల్ పామ్ పంట వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈఏడాది టార్గెట్ పూర్తికానందున కలెక్టర్ వ్యవసాయా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసారైనా టార్గెట్ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని నర్వ మక్తల్ మాగనూరు కృష్ణ మరికల్ ధన్వాడ నారాయణపేట దామరగిద్ద ఊట్కూరు గుండు మాల్ కొత్తపల్లి కోస్గి మద్దూర్ మండలాల్లో ఆయిల్ ఫాం సాగు చేయడానికి వీలుంటుందని ప్రతి ఏ ఈ ఓ రెండు వారాలలో ఆయిల్ పాం పంటను రైతులు సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ హార్టికల్చర్ అధికార సాయిబాబా , ఆయిల్ పేడ్ అధికారులు కో-ఆపరేటివ్ అధికారులు ఆంజనేయులు,ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు..

# మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**చేవెళ్ల ,ఫిబ్రవరి,( సమయం న్యూస్) :** మోయినాబాద్ మున్సిపాలిటీలో 5, 6, 7, 8 అజీజ్‌నగర్ వార్డులలో నిర్వహించిన రోడ్‌షో మరియు గడపగడప ప్రచార కార్యక్రమంలో లిబిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా నెరవేర్చిందా అని ప్రశ్నించారు. ఇప్పటివరకు 420 హామీలు ఇచ్చి, ఒక్క హామీని కూడా అమలు చేయలేదని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆనాడు ప్రవేశపెట్టిన పథకాలే నేటికీ కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలను కడుపులో పెట్టుకొని చూసుకున్న ఏకైక నాయకుడు కేసీఆర్ గారేనని, రాబోయే రోజుల్లో మళ్లీ కేసీఆర్ గారి ప్రభుత్వమే రానుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం అబద్ధపు హామీలతో ప్రజలను మభ్యపెడుతూ, అరిచేతిలో స్వర్గాన్ని చూపిస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజలు గుర్తొస్తారని, ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు, అవస్థలను పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిస్తూ, కేసీఆర్ నాయకత్వాన్ని మరింత బలపరుస్తూ మున్సిపాలిటీలో భారీ విజయాన్ని సాధిస్తామని సబితా ఇంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## "అమెజాన్ కంపెనీ సహకారంతో రుద్రారంలో అంగన్వాడీ భవనం నిర్మాణం"



**చేవెళ్ల, ఫిబ్రవరి,05(సమయం న్యూస్):** షాబాద్ మండలం రుద్రారం గ్రామంలో అమెజాన్ కంపెనీ సహకారంతో అంగన్వాడీ భవనం నిర్మించారు. ఈ భవనాన్ని రుద్రారం సర్పంచ్ గొల్లగూడెం యాది రెడ్డి, అమెజాన్ కంపెనీ మేనేజర్ కేకే, షాబాద్ మండలం ఎంపీడీవో అపర్ణ చేతుల మీదుగా ప్రారంభించారు. సర్పంచ్ యాది రెడ్డి మాట్లాడుతూ, రుద్రారం గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో ప్రథమ పాత్ర వహిస్తామని, అమెజాన్ కంపెనీ వారి సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అలాగే, స్కూల్ భవనం, కమ్యూనిటీ భవనాలు, దేవుని గడ్డకు అంగన్వాడీ భవనం నిర్మించాలని అమెజాన్ కంపెనీ వారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, విష్ణువర్ధన్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు అల్లవాడ సుదర్శన్, ఉప సర్పంచ్ యాదమ్మ నర్సిములు, , గ్రామ సెక్రటరీ నరేందర్, వార్డ్ మెంబర్లు, కావలి సరిత సుధాకర్, మధు సుదన్, మల్లేష్, శ్రీలత మల్లేష్ గౌడ్, శ్రీనివాస్, మహేష్, మాజీ వార్డ్ మెంబర్లు, అంగన్వాడీ టీచర్లు మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చేవెళ్ల మున్సిపాలిటీలో హోరాహోరీగా సాగుతున్న ప్రచారాలు.



**చేవెళ్ల, ఫిబ్రవరి, 05,: (సమయం న్యూస్) :** చేవెళ్ల మున్సిపాలిటీలో దేవుని ఎర్రవల్లి మూడో వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎదిరె వినోద చంద్రయ్య, కాంగ్రెస్ కార్యకర్తలతో గ్రామస్తులతో కలిసి ఇంటింటి ప్రచారం కొనసాగించారు. వినోద చంద్రయ్య మాట్లాడుతూ వార్డు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్నటువంటి పథకాలు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, డ్వాక్రా సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు మొదలగు సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పిస్తూ, తన వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇస్తూ, ప్రతి ఒక్కరూ మీ విలువైన ఓటును హస్తం గుర్తుకు వేసి నన్ను గెలిపించగలరని కోరుతున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ,కార్యకర్తలు, వార్డులో ఉన్నటువంటి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 15వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి డివిడి ఎల్లప్ప ఇంటింటి ప్రచారం



**తాండూరు, మున్సిపల్ ఫిబ్రవరి,05(సమయం న్యూస్) :** తాండూర్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 15 వ వార్డు లో ఇంటింటి ప్రచారం ముమ్మరంగా కొనసాగింది..కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి డివిటి ఎల్లప్ప ను భారీ మెజార్టీతో గెల్పించాలి..ప్రతి ఓటర్ల ను కలిసి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు...ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మహిళలు యువకులు ప్రచారంలో పాల్గొన్నారు

